# జరీ అంచు

హితశ్రీ

**ఆకాశం మసుపు చేసింది. గాలి నిలిచిపోయింది. టపటప చినుకులు పడసాగాయి. హోటల్ బిల్ చెల్లించి రామ్మూర్తి బయటి కొచ్చాడు.**

ఎక్కడా రిక్షా లేదు. గొడుగు తెరిచి రోడ్డు మీదికి అడుగేశాడు. జల్లు ముందునుంచి పడతోంది. బ్రీఫ్‌బాగ్ తడవకుండ ఛాతీకి దగ్గరగా పెట్టి లాల్చీ మీద చినుకులు పడకుండా గొడుగు కిందికి వంచి పట్టుకున్నాడు.

"మాస్టారూ"

వెనకనించి కేక వినిపించి రామ్మూర్తి వెనుదిరిగి చూశాడు. ఒక యువకుడు గబగబ అడుగు వేసి గొడుగు కిందికి చేరాడు.

"క్షమించండి. గొడుగులో రావచ్చాండి."

"రండి".

రామ్మూర్తి అతన్ని ఓసారి నఖశిఖ పర్యంతం చూశాడు. చవుబారు టెరిలిన్ షర్టూ, కాస్త పాతబడ్డ రేయాన్ పాంటూ అతని అంతస్తుని పెంచాలని చేసే ప్రయత్నాన్ని ముఖ వర్చస్సు వ్యర్థం చేస్తోంది. చదువుకొన్న మనిషి కాదని రామ్మూర్తి వెంటనే కనిపెట్టాడు.

"చనువు తీసుకున్నందుకు మరేం అనుకోకండి. కొంచెం అర్జంటు పని ఉంది. రిక్షా దొరికితే వెళ్ళిపోతాను."

"పరవా లేదండీ."

ఇద్దరూ నడుస్తున్నారు. వర్షం జోరు హెచ్చింది. అప్పుడప్పుడు మెరుపులు, ఉరుములు మనుషుల్ని బెదిరిస్తున్నాయి. అతను వర్షంమీద, రోడ్లమీద, రాజకీయాలమీద అభిప్రాయాలు ప్రకటిస్తున్నాడు. రామ్మూర్తి పరధ్యానంగా వింటున్నాడు. చిత్తడిగా ఉన్న నేలమీద ఇద్దరూ జాగ్రత్తగా నడుస్తున్నారు. జారుడుగా ఉన్నచోట అడుగేసి కాలుజారి రామ్మూర్తి జర్రున జారి పడబోతుంటే తటాలున అతను పట్టుకున్నాడు.

"ఇంకా నయం పడిపోయేవారు."

"థాంక్స్. పడ్డా లేవగల వయసే లెండి."

"దుస్తులు పాడైపోయేవి గదా!"

"ఔను, ఉరుగాని ఊరు. మరో జతకూడా లేదు. మీరు సాయం చేసారు గనుక సరిపోయింది."

అతను పొడిగా నవ్వాడు.

"మీ దీఊరు కాదేంటి?"

"కాదు. పనిమీద వచ్చాను. ఇన్‌కంటాక్సు ఆఫీసరుతో మాట్లాడి తిరిగి వెడుతున్నాను."

"బిజినెస్సా?"

"పూర్వం ఉండేది. నష్టం వచ్చి మానేశాను. అయినా టాక్సు గొడవలు మాత్రం వదల్లేదు."

"అట్టాగా?" అన్నాడతను. అతని యాస రామ్మూర్తికి కొంచెం వింత కలిగించింది.

"మీరేం చేస్తుంటారు?".

"ఉద్యోగానికి ప్రయత్నానికి ప్రయత్నం."

అతను కొంచెం వెకిలిగా అన్నాడు. రామ్మూర్తి నవ్వాడు. ఎదురుగా ఓ రిక్షా వస్తోంది.

"ఖాళీ రిక్షా వాస్తోందండోయ్. వెడతాను. మీ సాయం మర్చిపోను."

"ఏం సహాయం చేశానండీ! ఇంకా నయం, జీవితంలో ఎందరి దగ్గిర్నించి 'సేను' ఎంత సహాయం

